PRGI Reg No. TGTEL/25/A0555
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

తెలంగాణ | సంపుటి : 01 | సంచిక :184 | పేజీలు : 8 | వెల రూ.5 | శుక్రవారం 24.07.2026
ఎడిటర్ : చెరుకు ఉపేందర్
Published From Rangareddy
Circulated by All Districts of Telangana and Andhra Pradesh




## భారత్‌ను భయంతో కాదు.. ప్రజాస్వామ్యం, రాజ్యాంగంతో నడపాలి: మంత్రి ఉత్తమ్



హైదరాబాద్, జులై 23 ప్రభాత సూర్యుడు యువత గొంతు నొక్కితే బీజేపీ రాజకీయ పతనం తప్పదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యాన్ని భయపెట్టలేరని.. రాజ్యాంగాన్ని అణచలేరన్నారు. విద్యార్థుల ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా నిర్బంధాలు సరికాదని అన్నారు. ఉద్యోగాలు అడిగిన యువతకు లాఠీలు, కేసులే బీజేపీ సమాధానమనమంటూ విమర్శలు గుప్పించారు. ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కే అని చెప్పుకొచ్చారు. విద్యార్థుల స్వరాన్ని అణచివేయడం ప్రజాస్వామ్యానికి ముప్పని వ్యాఖ్యానించారు. యువత భవిష్యత్తుపై కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మంత్రి విమర్శించారు. విద్యార్థుల మధ్య నిలిచిన రాహుల్ గాంధీ నిజమైన ప్రజానాయకుడన్నారు. ప్రజల మధ్య ఉండే నాయకత్వానికే దేశం మద్దతిస్తుందని తెలిపారు. భయపెట్టి ప్రజల స్వరాన్ని శాశ్వతంగా అణచలేరని అన్నారు. విద్యార్థుల కలలను సంకెళ్లతో బంధించలేరని స్పష్టం చేశారు. యువత ఆశయాలను జైళ్ల గోడల మధ్య నిర్బంధించలేరన్నారు. రాజ్యాంగాన్ని ఎవరూ ఓడించలేరని.. రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ చారిత్రక బాధ్యత అని వెల్లడించారు. 'యువత విద్వేషం కాదు... విశ్వాసం కోరుకుంటోంది. అహంకారం కాదు... జవాబుదారీతనం కోరుకుంటోంది. ప్రచారం కాదు... పారదర్శక పాలననే యువత కోరుకుంటోంది' అంటూ వ్యాఖ్యానించారు. 2029 ఎన్నికలు రాజ్యాంగ పరిరక్షణకు కీలకమని ఉత్తమ్ వెల్లడించారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ ప్రత్యామ్నాయం అందిస్తోందన్నారు. తెలంగాణలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన అందిస్తోందని తెలిపారు. ప్రజల గొంతు వినే ప్రభుత్వాలే చరిత్రలో నిలుస్తాయన్నారు. 'భారత్‌ను భయంతో కాదు.. ప్రజాస్వామ్యం, రాజ్యాంగంతో నడపాలి' అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ ఓట్లపై బీజేపీ కుట్ర?

## సర్ ప్రక్రియపై సీఎం రేవంత్ రెడ్డి అనుమానాలు

- ఓటర్ల జాబితా ప్రక్షాళనపై దృష్టి
- తొలగింపు కాదు.. ప్రక్షాళన కావాలి
- తండావాసుల ఓట్లను కాపాడే బాధ్యత కార్యకర్తలదే..
- కాంగ్రెస్ శ్రేణులకు రేవంత్ రెడ్డి పిలుపు



కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకునే లక్ష్యంగా చేసుకుని తొలగించే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు సీఎం రేవంత్ రెడ్డి. సర్ ప్రక్రియ జరుగుతున్న తీరుపై ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు. తెలంగాణ శాసనసభలో జరుగుతున్న పునర్నిర్మాణ, ఆధునీకరణ పనులను ముఖ్యమంత్రి పరిశీలించారు. అనంతరం అసెంబ్లీ ఆవరణలో విలేకరులతో ఏర్పాటు చేసిన చిట్ చాట్ గా మాట్లాడుతూ.. ఓట్ల సవరణ, ఓటర్ జాబితాల ప్రక్షాళన ప్రక్రియతో పాటు రాజకీయ ప్రత్యర్థుల విమర్శలపై సీఎం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనకు రెండు చోట్ల ఓట్లు ఉన్నాయంటూ వస్తున్న విమర్శలపై స్పందిస్తూ.. 'నాకు ఎక్కడైనా రెండు ఓట్లు ఉన్నట్లు ఆధారాలు ఉంటే ధైర్యంగా ఫిర్యాదు చేయవచ్చు. నేను నా ఓటును నిబంధనల ప్రకారమే ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి బదిలీ చేసుకున్నాను. గతంలో కొడంగల్, గద్వాల, అలంపూర్ వంటి ప్రాంతాలు కర్ణాటక పరిధిలో ఉండేవి. చరిత్ర తెలియకుండా, బలిసి ఏది పడితే అది మాట్లాడుతున్నారు' అని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

హైదరాబాద్, ప్రభాత సూర్యుడు

### గిరిజన ఓట్లపై కాంగ్రెస్ దృష్టి

రాష్ట్రంలో తండాల్లో నివసించే గిరిజన ప్రజలు జీవనోపాధి. వృత్తి రీత్యా వివిధ ప్రాంతాలకు వెళ్తుంటారని, కేవలం ఓటింగ్ సమయంలోనే తమ స్వగ్రామాలకు వస్తుంటారని సీఎం తెలిపారు. అటువంటి పేద ప్రజల ఓట్లు జాబితా నుంచి గల్లంతు కాకుండా కాపాడాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపైనే ఉందన్నారు. , ప్రతి ఇల్లు ఎక్కడుంది? ఓటర్లు ఎక్కడ నివసిస్తున్నారు? అనే స్పష్టమైన సమాచారం బూత్ లెవల్ ఏజెంట్లకు మాత్రమే సరిగ్గా తెలుస్తుందని చెప్పారు.

### తొలగింపు కాదు.. ప్రక్షాళన పైనే దృష్టి పెట్టాలి..

ఓటర్ల జాబితా ప్రక్షాళన పేరుతో నిజమైన ఓటర్ల పేర్లను తొలగించే ప్రక్రియ జరగకూడదని, అసలైన ప్రక్షాళన ప్రక్రియపైనే అధికారులు, యంత్రాంగం దృష్టి సారించాలని సీఎం సూచించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 70 శాతం సర్వే పూర్తయిందని, ఇంకా 30 శాతం సవరణ జరగాల్సి ఉందన్నారు. పార్టీ కార్యకర్తలు, బూత్ స్థాయి ఏజెంట్లు పూనుకుంటేనే ఓటర్ల హక్కుల పరిరక్షణతో పాటు ఏ పనైనా విజయవంతంగా పూర్తవుతుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## దావత్ ఇస్తానంటే బర్త్ డే గ్రీటింగ్స్ చెబుతా

### కేటీఆర్‌కు రేవంత్ రెడ్డి ఆఫర్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ బర్త్ డే వేడుకలకు సర్వం సిద్ధం చేసిన సీఎం రేవంత్ రెడ్డి చేసిన ట్వీట్ వైరల్‌గా మారింది. శుక్రవారం కేటీఆర్ బర్త్ డే వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పార్టీ నేతలు ఏర్పాట్లు చేశారు. దీంతో విషెస్ చెప్పేందుకు కుటుంబసభ్యులు, సన్నిహితులు, పార్టీ నేతలు, ప్రముఖులు సన్నద్ధమయ్యారు. అయితే కేటీఆర్ బర్త్ డే వేడుకలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫన్నీ ట్వీట్ చేశారు. దావత్ ఇస్తానంటే విష్ చేస్తానని ఆయన పేర్కొన్నారు. అంతేకాదు దావత్ ఇస్తే అందులో ఏం కలుపుతారోనంటూ అనుమానం వ్యక్తం చేశారు. అలాగే బీఆర్ఎస్ ధర్నాలపైనా ఆయన స్పందించారు. శాంతియుతంగా ధర్నాలు చేస్తే ఎలాంటి సమస్యలు ఉండవన్నారు. గత ప్రభుత్వం ధర్నా చౌక్‌ను ఎత్తివేసిందని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత పునరుద్ధరించామని రేవంత్ గుర్తు చేశారు. అక్రమ ఆస్తులను కూల్చివేస్తున్న హైడ్రా చర్యలపైనా ఆయన రియాక్ట్ అయ్యారు. హైడ్రా వల్ల కోట్ల విలువైన ఆస్తులను కాపాడాగలిగామని చెప్పారు.



## ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు: మంత్రి పొన్నం ప్రభాకర్



సిద్దిపేట, జులై 23 ప్రభాత సూర్యుడు: ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. గురువారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఐఓసీ కార్యాలయంలో సిద్దిపేట, కరీంనగర్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు, అధికారులతో ఎల్‌నినో ప్రభావంపై మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఏడు మండలాల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.

**ప్రతి వర్షం చుక్కను కాపాడుకోవాలి..**

స్వేచ్ఛగా ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. భవిష్యత్తులో తాగునీటికి సంబంధించి ప్రధాన సమస్య వచ్చే అవకాశం ఉందని తెలిపారు. వచ్చే జూన్ వరకు వర్షాలు లేవని శాస్త్రవేత్తలు చెబుతున్నారన్నారు. పశువులకు పశుగ్రాసం ఇబ్బందులు తలెత్తకుండా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు ప్రతిపక్షాల పట్టు..

### లోక్‌సభ నేటికి వాయిదా



ఢిల్లీ, ప్రభాత సూర్యుడు నీట్ పేపర్ లీక్ అంశంపై ప్రతిపక్షాల నిరసనల నడుమ లోక్‌సభ నేటికి వాయిదా పడింది. రాజ్యసభను కూడా మధ్యాహ్నం మూడు గంటల వరకూ వాయిదా పడింది. నీట్ పేపర్ లీక్ ఉదంతానికి ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని లోక్‌సభ ప్రారంభం కాగానే ప్రతిపక్షాలు డిమాండ్ చేయడం ప్రారంభించాయి. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందేనని పట్టుబట్టాయి. ఈ క్రమంలో సభ పలుమార్లు వాయిదా పడింది. పేపర్ లీక్ జరిగినట్టు ప్రభుత్వం అంగీకరిస్తే వెంటనే విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ డిమాండ్ చేశారు. రూల్ 267 కింద చర్చ చేపట్టాలని కోరుతుంటే ప్రభుత్వం అంగీకరించట్లేదని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీని కేంద్రం అవమానించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా తరువాతే తాము ఏ చర్చకైనా సిద్ధమని స్పష్టం చేశారు. ప్రతిపక్షాల తీరుపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మండిపడ్డారు. నీట్‌పై చర్చ నుంచి తప్పించుకోవాలని ప్రతిపక్షాలు చూస్తున్నాయని ఆరోపించారు. చర్చ ముందు షరతులు పెట్టడం భావ్యం కాదని అన్నారు. ఈ అంశంపై తన వాదన వినిపించే హక్కు ప్రభుత్వానికి కూడా ఉంటుందని అన్నారు.



# జూలై 24న రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల బంద్‌ను విజయవంతం చేయాలి: NSUI తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు యాడవల్లి వెంకటస్వామి







NSUI
NATIONAL STUDENTS' UNION OF INDIA
Telangana State Unit
Shri YADAVALLI VENKATASWAMY
Telangana State President
Date: 23-07-2026
PRESS RELEASE
Students' Voices Cannot Be Silenced: NSUI Telangana Calls for Statewide Educational Institutions Bandh on 24 July 2026
Thanking you.
Yours sincerely,
Yadavalli Venkataswamy,
Telangana NSUI State President

హైదరాబాద్, జూలై 23 ప్రభాత సూర్యుడు దేశవ్యాప్తంగా విద్యార్థులపై జరుగుతున్న అన్యాయాలు, నీట్‌-2026 ప్రశ్నాపత్రం లీక్, ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్, విద్యా వ్యవస్థపై కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ NSUI తెలంగాణ, SFI, AISF, PDSU, AIFDS, AISB, AIPSU తదితర విద్యార్థి సంఘాలతో కలిసి జూలై 24న రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల బంద్‌కు పిలుపునిచ్చినట్లు చీూఖ× తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు యాదవల్లి వెంకటస్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ రాహుల్ గాంధీ విద్యార్థుల హక్కుల కోసం దేశవ్యాప్తంగా చేస్తున్న పోరాటానికి సంఘీభావంగా తెలంగాణలోని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు మరియు ప్రజాస్వామ్యవాదులు ఈ బంద్‌కు పూర్తి మద్దతు తెలపాలని కోరారు. ప్రజాస్వామ్య నిరసనలకు లాఠీలు కాదు, సంభాషణే సమాధానమని అన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి ఆయన చేసిన ప్రధాన డిమాండ్లు:కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి. NEET-2026 ప్రశ్నాపత్రం లీక్ ఘటనపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (చీూూ)ను వెంటనే రద్దు చేసి పారదర్శక పరీక్షా వ్యవస్థను ఏర్పాటు చేయాలి. ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌కు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. విద్యార్థుల ప్రజాస్వామ్య, రాజ్యాంగబద్ధ హక్కులను మరియు శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును పరిరక్షించాలి. యాదవల్లి వెంకటస్వామి మాట్లాడుతూ, విద్యార్థుల గొంతును అణచివేయడం ద్వారా సమస్యలు పరిష్కారం కావని, విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలాగే చీూఖ× రాష్ట్ర, జిల్లా, యూనివర్సిటీ, అసెంబ్లీ, కళాశాల యూనిట్ నాయకులు, కార్యకర్తలు ఇతర విద్యార్థి సంఘాలతో సమన్వయం చేసుకుని శాంతియుతంగా రాష్ట్రవ్యాప్త బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల హక్కుల కోసం... విద్యను కాపాడేందుకు... చీజుజు బాధిత విద్యార్థులకు న్యాయం కోసం... ప్రజాస్వామ్యాన్ని రక్షించేందుకు... జూలై 24 రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల బంద్‌ను విజయవంతం చేయండి.-- యాడవల్లి వెంకటస్వామి రాష్ట్ర అధ్యక్షులు, NSUI తెలంగాణ

# కోర్టు వివాదంలో ఉన్న స్థలంలో సబ్‌స్టేషన్ నిర్మాణం ఆపాలి

## హైకోర్టు స్టేటస్‌కో ఆదేశాలను అధికారులు గౌరవించాలి
## భావన ఋషి సొసైటీ అధ్యక్షుడు సీత ఆంజనేయులు డిమాండ్

కాప్రా, జూలై 23 ప్రభాత సూర్యుడుదమ్మాయిగూడలోని భావన ఋషి కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీకి చెందిన సర్వే నంబర్ 158లో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని సొసైటీ అధ్యక్షుడు సీత ఆంజనేయులు డిమాండ్ చేశారు.



మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాప్రా సర్కిల్ పరిధి దమ్మాయిగూడలో ఉన్న భావన ఋషి కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీకి చెందిన సర్వే నంబర్ 158లోని 2.10 గుంటల స్థలానికి సంబంధించి 2001 సంవత్సరం నుంచి సాయిబాబా వెల్ఫేర్ అసోసియేషన్, రెవెన్యూ శాఖల మధ్య వివిధ కోర్టుల్లో న్యాయ వివాదాలు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. 2009లో జీహెచ్ఎంసీ లేఅవుట్ ఆమోదం పొందిన నేపథ్యంలో సదరు స్థలం సొసైటీ ఆధీనంలో ఉందని పేర్కొన్నారు. అయితే రెండేళ్ల క్రితం అప్పటి తహసీల్దార్ సొసైటీ స్థలాన్ని స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించారని, సొసైటీ నుంచి ఎలాంటి అక్రమ చెల్లింపులు జరగకపోవడంతో తమకు వ్యతిరేకంగా చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. ఇందులో భాగంగానే సర్వే నంబర్ 710 పేరుతో బోర్డు ఏర్పాటు చేయించారని తెలిపారు. ఈ వ్యవహారంపై జాయింట్ కలెక్టర్ జారీ చేసిన జు2/1774/2025 ఉత్తర్వులను సవాలు చేస్తూ హైకోర్టులో దాఖలు చేసిన డబ్ల్యూ.పీ. నెం. 2225/2026 కేసులో ఈ ఏడాది జనవరి 27న స్టేటస్‌కో ఆదేశాలు పొందినట్లు సీత ఆంజనేయులు వెల్లడించారు.




హైకోర్టు ఆదేశాల ప్రకారం సర్వే నంబర్ 158, 710/1లకు సంబంధించిన స్థలంలో ఎలాంటి పనులు చేపట్టకూడదని స్పష్టంగా ఉందన్నారు. అయినప్పటికీ తహసీల్దార్ సూచనల మేరకు విద్యుత్ శాఖ అధికారులు జేసీబీలతో భూమిని తవ్వించి సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. సుమారు 25 ఏళ్లుగా న్యాయ వివాదంలో ఉన్న స్థలంలో, అదేవిధంగా నివాస గృహాల మధ్య విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మించడం ప్రజల భద్రతకు ముప్పుగా మారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. హైకోర్టు జారీ చేసిన స్టేటస్‌కో ఆదేశాలను గౌరవిస్తూ, వివాదాస్పద స్థలంలో సబ్‌స్టేషన్ నిర్మాణానికి చేసిన కేటాయింపును వెంటనే రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోర్టు తుది తీర్పు వెలువడే వరకు ఆ స్థలంలో ఎలాంటి నిర్మాణ కార్యకలాపాలు చేపట్టకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సొసైటీ అధ్యక్షుడు కోరారు.

# కొమురవెల్లి పోలీస్ స్టేషన్‌పై సీపీ రష్మీ పెరుమాళ్ ఆకస్మిక తనిఖీ

ప్రభాత సూర్యుడు – కొమురవెల్లి సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్, ఐపీఎస్ గురువారం కొమురవెల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.



ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన ఆమె, స్టేషన్‌లో నిర్వహిస్తున్న వివిధ రికార్డులు, కేసు డైరీలను తనిఖీ చేసి రికార్డుల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని అధికారులను ఆదేశించారు. స్టేషన్ ఆవరణలో వివిధ కేసుల్లో సీజ్ చేసి ఉంచిన వాహనాలను పరిశీలించిన సీపీ, వాటికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందితో సమావేశమై వారి విధులు, పనితీరుపై ఆరా తీశారు. సిబ్బందికి వ్యక్తిగత లేదా వృత్తిపరమైన సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సీపీ రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి పోలీసు అధికారి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాదగా వ్యవహరించి, వారి ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ తనిఖీలో సీఐ రమేష్, ఎస్ఐ మహేష్‌తో పాటు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# మిట్టపల్లి గ్రామంలో కుక్కల దాడిలో మేకలు మృతి -- బాధిత కుటుంబాని పరామర్శించించిన

**వంగ రాజేశ్వర్ రెడ్డి**

**"కుక్కల దాడిలో మేకలను కోల్పోయి తీవ్ర నష్టాన్ని చవిచూసిన కుటుంబానికి అండగా నిలిచి, ఆర్థిక భరోసా కల్పించిన వంగ రాజేశ్వర్ రెడ్డి గారు."**

ప్రభాత సూర్యుడు సిద్దిపేట : సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామానికి చెందిన గాంతి శ్రీను గారి మేకలపై కుక్కలు దాడి చేయడంతో సుమారు 40కు పైగా మేకలు మృతి చెందిన విషాద ఘటనను తెలుసుకున్న వంగ రాజేశ్వర్ రెడ్డి గారు వెంటనే వారి నివాసానికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మేకల మృతితో తీవ్ర ఆర్థిక నష్టం ఎదుర్కొంటున్న కుటుంబానికి తక్షణ సహాయంగా రూ. 20,000 (ఇరవై వేల రూపాయలు) ఆర్థిక సాయం అందజేశారు.



ఇలాంటి దురదృష్టకర ఘటనతో కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని, ధైర్యం కోల్పోవద్దని, ఎల్లప్పుడూ తాము అండగా ఉంటామని వంగ రాజేశ్వర్ రెడ్డి గారు భరోసా కల్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి, ఈ ఘటనపై సంబంధిత అధికారులు స్పందించి బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా తగిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# హైదరాబాద్‌లో '11వ అఖిల భారత పోలీసు జూడో క్లస్టర్--2026' పోటీలను ప్రారంభించిన కేంద్ర హోం వ్యవహారాల సహాయ మంత్రి బండి సంజయ్

## పోలీసు క్రీడలు జాతీయ ఐక్యతను బలోపేతం చేస్తాయి, ప్రతిభను ప్రోత్సహిస్తాయి: శ్రీ బండి సంజయ్ కుమార్






హైదరాబాద్ జులై 23 ప్రభాత సూర్యుడ్తు స్పెషల్ కరోస్పాండంట్ గచ్చిబౌలి జీఎంసీ బాలయోగి ఇండోర్ స్టేడియంలో కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం (సీఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న '11వ అఖిల భారత పోలీస్ జూడో క్లస్టర్--2026' క్రీడా పోటీలను కేంద్ర హోం వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర హోం వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ ప్రసంగించారు. దేశ నిర్మాణానికి, యువత సాధికారతకు సాధనంగా క్రీడలను భారత ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని ఆయన అన్నారు. ఖేలో ఇండియా, ఆసియా క్రీడలు, ప్రపంచ పోలీసు--అగ్నిమాపక క్రీడలు తదితర కార్యక్రమాల ద్వారా దేశవ్యాప్తంగా క్రీడా మౌలిక వసతులను కేంద్రం విస్తరిస్తోందని చెప్పారు. కేంద్రం క్రీడల బడ్జెట్‌ను రూ. 4,480 కోట్లకు పెంచిందన్నారు. గతేడాది కేటాయింపుల కంటే ఇది రూ. 1,100 కోట్లకు పైగా అధికంగా ఉందని తెలియజేశారు. ప్రపంచ క్రీడాశక్తిగా ఎదగాలన్న భారత లక్ష్యాన్ని శ్రీ బండి సంజయ్ కుమార్ పునరుద్ఘాటించారు. 2047 నాటికి అయిదు అగ్ర క్రీడా దేశాల్లో ఒకటిగా మారాలన్న దేశ దీర్ఘకాలిక ఒలింపిక్ లక్ష్యం గురించి వివరించారు. ''ఇలాంటి కార్యక్రమాలు దేశవ్యాప్తంగా ఉన్న పోలీసు సిబ్బందిని ఒకే వేదిక మీదకు తీసుకువస్తాయి. స్నేహాన్ని, పరస్పర అవగాహనను, సోదరభావాన్ని పెంపొందిస్తాయి. తద్వారా జాతీయ ఐక్యతను, దేశ సమగ్రతను బలోపేతం చేస్తాయి" అని ఆయన అన్నారు. పోలీసు క్రీడల్లో మహిళల భాగస్వామ్యం పెరగడం గురించి కూడా ఆయన ప్రస్తావించారు. దీనిని సమ్మిళిత్వం, సాధికారత దిశగా వేసిన ముందడుగుగా వర్ణించారు. ఈ పోటీలు స్వర్ణం, రజతం, కాంస్య పతకాలను గెలవడం కోసం మాత్రమే కాదని అభిప్రాయపడ్డారు. "దేశభద్రతను కాపాడుతూ, కీలకమైన ప్రదేశాలకు రక్షణ కల్పిస్తూ, ప్రజాక్షేమం కోసం నిరంతరం శ్రమించే భద్రతా దళాలు, పోలీసుల జీవితాల్లో క్రీడలు విడదీయరాని భాగం" అని ఆయన తెలిపారు. 1969 నుంచి దేశంలో అత్యంత కీలకమైన ఆస్తులకు, మౌలిక వసతులకు అవసరమైన భద్రతను సీఐఎస్ఎఫ్ అందిస్తోందని కేంద్ర హోం వ్యవహారాల సహాయ మంత్రి చెప్పారు. వాటిలో విమానాశ్రయాలు, ఢిల్లీ మెట్రో, వారసత్వ కట్టడాలు, అణు, అంతరిక్ష సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలు, జైళ్లు, దేశ ప్రజాస్వామ్యానికి ప్రతీక అయిన పార్లమెంటు సముదాయం ఉన్నాయన్నారు. "ఇటీవలే జరిగిన ఆసియా రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో సీఐఎస్ఎఫ్ హెడ్ కానిస్టేబుల్ అభిమన్యు స్వర్ణ పతకం సాధించారు. అంతర్జాతీయ రెజ్లింగ్ ర్యాంకింగ్స్‌లో మూడో స్థానాన్ని సాధించారు. ఇది మనందరికీ గర్వకారణం. ఇది క్రీడలకు సీఐఎస్ఎఫ్ ఇస్తున్న ప్రాధాన్యానికి నిదర్శనంగా నిలుస్తోంది. అయితే, ఇటీవలే సీఐఎస్ఎఫ్ ఉన్నతాధికారులు తీసుకున్న నిర్ణయం నాకు నిజంగా గర్వాన్ని కలిగించింది. అథ్లెట్ల సంక్షేమం కోసం అనేక ముఖ్యమైన కార్యక్రమాలను ఈ దళం చేపడుతోంది. సంక్షేమ పథకాలను విస్తరించింది. అథ్లెట్లకు ఇప్పుడు నేరుగా అదనపు ఆర్థిక సాయం లభిస్తోంది. నాణ్యమైన పోషకాహారం, ఆధునిక క్రీడా సామగ్రి లేదా గాయాల నుంచి త్వరగా కోలుకోవడానికి అవసరమైన సౌకర్యాల విషయంలో ఎలాంటి ఆటంకాలు ఎదురుకావు. ఈ చర్యలన్నీ మన అథ్లెట్లు తమ అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించేందుకు, దేశానికి మరిన్ని విజయాలను తీసుకురావడానికి దోహదపడతాయి" అని ఆయన అన్నారు. సీఐఎస్ఎఫ్ ఏడీజీ (సౌత్) పద్మాకర్ ఎస్ రన్పిసే, సీఐఎస్ఎఫ్ ఏపీఎం ఐజీ ఎస్ఆర్ శరవణన్, సీఐఎస్ఎఫ్ ఐజీ, ఎన్ఐఎస్ఏ డైరెక్టర్ శ్రీమతి హర్‌ప్రీత్ కౌర్ సోహి, పీఐబీ ఏడీజీ శ్రీమతి శ్రుతి పాటిల్, ఇతర ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 2026 జులై 23 నుంచి 30 వరకు 11వ అఖిల భారత పోలీస్ జూడో క్లస్టర్--2026 పోటీలు జరుగుతాయి.

# ఎమ్మెల్యే ఆధ్వర్యంలో (సర్) ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం

జులై 23 ప్రభాత సూర్యుడు: పటాన్ చెరువు నియోజకవర్గ ప్రజాలకు (సర్) ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కోసం ఏర్పాటుచేసిన ప్రచార రథాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తో కలిసి పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్. కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆర్ఎస్ రెడ్డి పాల్గొన్నారుసర్ ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంపై ప్రజల్లో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించి, ప్రతి అర్హుడైన ఓటరు ఈ ప్రక్రియలో భాగస్వామి కావాలనే లక్ష్యంతో నిర్వహించిన ప్రచార రథాల ప్రారంభ కార్యక్రమంలో మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారుఈ సందర్భంగా మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రతి పౌరునికి అత్యంత విలువైన ప్రజాస్వామ్య హక్కు అని, దానిని పరిరక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ సర్ ప్రక్రియలో తప్పనిసరిగా పాల్గొని తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారుప్రచార రథాల ద్వారా పట్టణాలు, కాలనీలు, గ్రామాలు, వార్డులు తదితర ప్రాంతాల్లో ప్రజలకు సర్ ప్రక్రియపై పూర్తి సమాచారం అందిస్తూ, సందేహాలను నివృత్తి చేసి, అర్హులైన ప్రతి ఓటరు నమోదు అయ్యేలా అవగాహ న కార్యక్రమాలు ని ర్వహించనున్నట్లు మైహిపాల్ రెడ్డి తెలిపారు



ప్రభాత సూర్యుడు



# కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలిమేయర్ మూడ్ గణేష్

**ప్రజావాణికి విశేష స్పందన ప్రతీ బుధవారం అర్జీల స్వీకరణ : మేయర్, కమిషనర్**

కొత్తగూడెం జూలై 23 ప్రభాత సూర్యుడు: మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు పూర్తి చిత్తశుద్ధితో పనిచేయాలని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ పిలుపునిచ్చారు. బుధవారం నగరపాలక కార్యాలయంలో కమిషనర్ సుజాతతో కలిసి నిర్వహించిన తొలి ప్రజావాణి కార్యక్రమంలో కొత్తగూడెం, పాల్వంచ, సుజాతనగర్ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి పలు వినతులను స్వీకరించారు. స్థానిక ఎమ్మెల్యే కూనంనేని ఆదేశాల మేరకు ఈ




కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, ఇక నుంచి ప్రతి బుధవారం క్రమం తప్పకుండా ప్రజావాణి నిర్వహిస్తామని మేయర్ తెలిపారు. ప్రజలు సమస్యలతో కార్యాలయాల చుట్టూ తిరగకుండా, అధికారులే వార్డుల వారీగా సమస్యలను గుర్తించి క్షేత్రస్థాయిలోనే పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఎలాంటి సహేతుకమైన కారణాలున్నా ఉపేక్షించేది లేదని, అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగాలని హెచ్చరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సుజాత మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారమే అధికారుల ప్రథమ కర్తవ్యమని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని స్పష్టం చేశారు. ఒక స్పష్టమైన ప్రణాళికతో, ప్రాధాన్యతా క్రమంలో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ విజయానంద్, మేనేజర్ సత్యనారాయణ ప్రసాద్, రవీందర్, నవీన్, శ్రీనివాస్, అశోక్ చౌహాన్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ జన్మదిన వేడుకలకు ఓయూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు

**భారీ ఎత్తున వాల్ పోస్టర్లతో ప్రచారానికి శ్రీకారం**

ఉస్మానియా యూనివర్సిటీ హైదరాబాద్ ప్రభాత సూర్యుడుభారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని జూలై 24న నిర్వహించనున్న వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు




ఉస్మానియా యూనివర్సిటీ బీఆర్ఎస్ విద్యార్థి సంఘం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. ఓయూ బీఆర్ఎస్ అధ్యక్షుడు కొమ్మన బోయిన సైదులు యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థి నాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాలు, ఉస్మానియా యూనివర్సిటీ పరిసరాల్లో భారీ ఎత్తున వాల్ పోస్టర్లను ఏర్పాటు చేస్తూ జన్మదిన వేడుకలకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సైదులు యాదవ్ మాట్లాడుతూ, తెలంగాణ అభివృద్ధిలో కేటీఆర్ అందించిన సేవలు యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. కేటీఆర్ జన్మదినాన్ని సేవా కార్యక్రమాలు, మొక్కల నాటడం, రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలతో పాటు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. జూలై 24న జరిగే కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, విద్యార్థులు, యువత, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓయూ బీఆర్ఎస్ విద్యార్థి నాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ బకాయిలు వెంటనే పూర్తి చేయాలి

మంచిర్యాల, జూలై 23 ప్రభాత సూర్యుడు:జిల్లాలో పెండింగ్‌లో ఉన్న



కస్టమ్ మిల్లింగ్ రైస్ బకాయిలను తక్షణమే పూర్తి చేసి ప్రభుత్వానికి అప్పగించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు రైస్ మిల్లుల యాజమాన్యాలను ఆదేశించారు. గురువారం జన్నారం, దండేపల్లి మండలాల్లోని పలు రైస్ మిల్లులను తహసీల్దార్లతో కలిసి పరిశీలించిన ఆయన, 2025--26 వానాకాలం, యాసంగి సీజన్‌లకు సంబంధించిన సీఎంఆర్ పురోగతిని సమీక్షించారు. నిర్దేశిత గడువులోగా సీఎంఆర్ పూర్తి చేయని మిల్లుల నుంచి ధాన్యాన్ని మెరుగైన పనితీరు కనబరిచే ఇతర రైస్ మిల్లులకు తరలిస్తామని హెచ్చరించారు. అనంతరం జన్నారం, దండేపల్లి తహసీల్దార్ కార్యాలయాలను సందర్శించి ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్), సాదాబైనామా, భూ భారతి, రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల పరిష్కార పురోగతిని సమీక్షించారు. 60 రోజులకు పైగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ప్రాధాన్యంతో పరిష్కరించాలని, ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌ను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రీకృత కమ్యూనిటీ కిచెన్‌ను పరిశీలించిన ఏఎంసీ చైర్మన్

మధిర రూరల్ జూలై 23 ప్రభాత సూర్యుడు

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఆకలి బాధలు లేకుండా, రుచికరమైన మరియు పౌష్టికాహారాన్ని అందించడమే లక్ష్యంగా మధిర వ్యవసాయ మార్కెట్ యార్డులో అత్యాధునిక హంగులతో ఏర్పాటైన కేంద్రీకృత కమ్యూనిటీ కిచెన్ అక్షరాలా ఓ అన్నపూర్ణలా మారుతోంది. మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, మధిర మున్సిపల్ కమిషనర్ శామ్యూల్ పాల్‌తో కలిసి ఈ




నూతన వంటశాలను బుధవారం సందర్శించి, క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్శనలో భాగంగా వంటశాలలోని ప్రతి మూలను వారు కలియజూశారు. ఆహార పదార్థాల తయారీ తీరును, ఎక్కడా రాజీపడని నాణ్యతా ప్రమాణాలను వారు ప్రత్యక్షంగా తిలకించారు. ఆహార భద్రత, పరిశుభ్రత చర్యల గురించి హెచ్‌కేఎం చారిటబుల్ ఫౌండేషన్ ప్రతినిధులను ఆరా తీసి, పలు కీలక వివరాలు తెలుసుకున్నారు. పాఠశాలలకు వేడివేడిగా ఆహారాన్ని చేరవేసే పంపిణీ వ్యవస్థ, సమయపాలన, అత్యాధునిక యంత్రాల ద్వారా జరిగే ప్యాకింగ్, మరియు పర్యావరణానికి హాని కలగకుండా చేపడుతున్న వ్యర్థాల నిర్వహణ విధానాలపై హెచ్‌కేఎం అధికారులు అందించిన వివరణ పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం చైర్మన్ బండారు నరసింహారావు మాట్లాడుతూ, ప్రభుత్వ బడుల్లో చదువుతున్న పేద విద్యార్థులకు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలన్న ప్రభుత్వ ధ్యేయానికి ఈ కమ్యూనిటీ కిచెన్ ఒక మైలురాయిగా నిలుస్తుందని ప్రశంసించారు. కేవలం మధిర ప్రాంతమే కాకుండా, పరిసర ప్రాంతాల్లోని సుమారు 50,000 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కడుపునింపే ఈ మహత్తర ప్రాజెక్టు అభినందనీయమన్నారు. అత్యాధునిక వంట సౌకర్యాలు, శాస్త్రీయ పద్ధతులు, వేగవంతమైన రవాణా వ్యవస్థల మేళవింపుతో రూపుదిద్దుకున్న ఈ వంటశాల, పేద విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు శ్రీరామరక్షగా మారుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌కేఎం చారిటబుల్ ఫౌండేషన్ ప్రతినిధులు, మార్కెట్ కమిటీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అక్షింతలతో అధికారం.. ప్రశ్నిస్తే అహంకారం

**ఖబర్దార్ మోదీ.. ఖబర్దార్ బిజెపి. విద్యార్థులకు అండగా మేముంటాం.**
**విద్యార్థులపై లాఠీచార్జి చేస్తారా. ఎంత దారుణం.**
**ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసేదాకా వదిలేదేలే**
**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. షాద్ నగర్ పట్టణ కూడలిలో విద్యార్థుల ధర్నాకు వీర్లపల్లి మద్దతు**

షాద్నగర్ ప్రభాత సూర్యుడు: జూలై 23దేవుడి అక్షింతలను ఇంటింటికి ఇచ్చి అధికారంలోకి వచ్చారు.. కానీ ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అహంకారాన్ని ప్రదర్శిస్తున్నారు.. ఇదొక్కటి దారుణం.. ఇది ప్రజాస్వామ్య ప్రభుత్వమా.. మోదీ ఖబర్దార్.. బిజెపి ఖబర్దార్.. అంటూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హెచ్చరిక చేశారు. షాద్ నగర్ పట్టణ కూడలిలో నీట్ పేపర్ లీకేజీ పై విద్యార్థులు చేస్తున్న ఆందోళనకు ఆయన మద్దతు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీ కారణంగా 22 లక్షల మంది విద్యార్థుల జీవితాలు బలి అయ్యాయని, 22 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని, అయినా కేంద్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేకపోవడం దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు అండగా రాహుల్ గాంధీ పోరాటం చేస్తుంటే విద్యార్థులపై లాఠీలు విసరడమే కాకుండా, రాహుల్ గాంధీని కూడా గాయపరిచారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు అడుగుతున్న ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిందేనని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంపై పార్లమెంటులో చర్చించేందుకు రాహుల్ గాంధీ సిద్ధంగా ఉన్న ప్రభుత్వం ముందుకు రావడంలేదని అన్నారు. ఇప్పటిదాకా గాంధేయ మార్గంలోనే ఆందోళన చేశామని, ప్రభుత్వం దిగి రాకుంటే పార్లమెంటును ముట్టడించడానికి కూడా తాము సిద్ధమే అని అన్నారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసేదాకా వదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి మోదీ ఒక అసమర్థ ప్రభుత్వాన్ని నడుపుతున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ఉన్న ఏ దేశంలో ప్రజాస్వామ్య విరుద్ధంగా ఇలా ప్రభుత్వాన్ని కొనసాగించడం దారుణమని అన్నారు. అందుకే ప్రభుత్వంతో విసిగి వేసారిన విద్యార్థులు ఆందోళనకు దిగారని, వారికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ ముందుకు నడుస్తుందని, వారికి సమాధానం దొరకేదాకా తాము బాసటగా ఉంటామని వెల్లడించారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థులను లాఠీలతో




కొట్టడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వాలలో తప్పులు జరిగినప్పుడు మంత్రులు రాజీనామా చేశారని, కేవలం రైలు ప్రమాదం జరిగినందుకే నైతిక బాధ్యత వహిస్తూ లాల్ బహదూర్ శాస్త్రి లాంటివాళ్ళు రాజీనామాలు చేశారని గుర్తు చేశారు. అలాంటిది విద్యార్థులకు ఇంత అన్యాయం జరుగుతున్న ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఇలా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేస్తే ప్రతిపక్షాలు చూస్తూ ఊరుకోమని, పోరాటమే మార్గంగా ముందుకు సాగుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బస్వవేశర్, పట్టణ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, గిరిజన ఆదివాసీ రాష్ట్ర కో ఆర్డినేటర్ రఘు నాయక్, చెంది తిరుపతి రెడ్డి, మహ్మద్ ఇబ్రహీం, వివిధ మండల పార్టీ అధ్యక్షుడులు, ప్రతినిధులు, విద్యార్థులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ అరెస్టు, విద్యార్థులపై లాఠీ-చార్జ్‌కు నిరసనగా కేశంపేటలో కాంగ్రెస్ ధర్నా

**కేంద్ర ప్రభుత్వ వైఖరిపై మండిపడ్డ కాంగ్రెస్ నాయకులు.. పలు డిమాండ్లతో ఆందోళన**

షాద్నగర్ ప్రభాత సూర్యుడు కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అణచివేస్తోందని ఆరోపిస్తూ, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ అగ్రనేతల అరెస్టులు, విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌కు నిరసనగా కేశంపేటలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అనుమగల్ల రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ తాంద్ర విశాల శ్రవణ్ రెడ్డి, మండల నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నీట్ పేపర్ లీక్ ఘటన దేశవ్యాప్తంగా విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చిందని, బాధ్యులపై చర్యలు తీసుకోవడంలో కేంద్ర ప్రభుత్వం



పూర్తిగా విఫలమైందని విమర్శించారు. శాంతియుతంగా నిరసన తెలిపిన విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం, వారికి మద్దతుగా నిలిచిన రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కేంద్ర ప్రభుత్వానికి పలు డిమాండ్లు చేశారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే రాజీనామా చేయాలని, చీజుజు పేపర్ లీక్ ఘటనపై స్వతంత్ర సంస్థతో సమగ్ర విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని, విద్యార్థులపై లాఠీచార్జ్‌కు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ నాయకులపై నమోదైన కేసులను ఉపసంహరించుకోవాలని, విద్యార్థుల భవిష్యత్తును రక్షించేలా పారదర్శకమైన పరీక్షా విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, విద్యార్థుల హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ తన పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని నాయకులు స్పష్టం చేశారు.

# విద్యార్థులపై లాఠీ-చార్జ్ కి నిరసనగా కేశంపేటలో కాంగ్రెస్ పార్టీ ధర్నా

**ధర్నా లో పాల్గొన్న కేశంపేట మాజీ జడ్పీటీసీ తాంద్ర విశాల శ్రావణ్ రెడ్డి**

షాద్నగర్ ప్రభాత సూర్యుడుకేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అణచివేసే విధంగా వ్యవహరిస్తూ, శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసిన లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనేతలను అరెస్టు చేయడాన్ని, విద్యార్థులపై అమానుషంగా లాఠీచార్జ్ చేయడాన్ని నిరసిస్తూ ఈ రోజు కేశంపేట మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అనుమగల్ల రమేష్ ఆధ్వర్యంలో, మాజీ జెడ్పీటీసీ తాంద్ర విశాల శ్రవణ్ రెడ్డి, మండల నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, కార్యకర్తల సమక్షంలో కేశంపేటలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిన నీట్ పేపర్ లీక్ ఘటనపై బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. తమ హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలిపిన విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం, వారికి మద్దతుగా నిలిచిన రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలను అవమానించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కేంద్ర ప్రభుత్వానికి ఈ క్రింది డిమాండ్లు చేసింది కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలి. నీట్ పేపర్ లీక్ ఘటనపై స్వతంత్ర సంస్థతో సమగ్ర



విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలి. విద్యార్థులపై లాఠీచార్జ్‌కు ఆదేశించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి.
రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ నాయకులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలి. విద్యార్థుల భవిష్యత్తును రక్షించేలా పారదర్శకమైన పరీక్షా విధానాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలి. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు, విద్యార్థుల హక్కులను కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ తన పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని నాయకులు స్పష్టం చేశారు.

# వివాహ వేడుకకు ప్రముఖులను ఆహ్వానించిన బండ్ల గణేష్

**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, జర్నలిస్టు కేపీలకు ఆహ్వాన పత్రిక అందజేత**

షాద్నగర్ ప్రభాత సూర్యుడుటాలివుడ్ ప్రముఖ సినీ నిర్మాత బండ్ల గణేష్, కవిత దంపతుల కుమార్తె జనని వివాహం చిలుకూరి నీలిమ కృష్ణ, చిలుకూరి శ్రీనివాస్ (విశాఖపట్నం) దంపతుల కుమారుడు సూర్య తేజతో జరగనున్న సందర్భంగా వివాహ ఆహ్వాన పత్రికలను ప్రముఖులకు అందజేస్తూ వివాహ వేడుకకు ఆహ్వానిస్తున్నారు. ఈ క్రమంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నేత వై. అంజయ్య యాదవ్ తదితరులను బండ్ల గణేష్ మర్యాదపూర్వకంగా కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అందజేసి, వివాహ మహోత్సవానికి హాజరై వధూవరులను ఆశీర్వదించాలని ఆహ్వానించారు. అదే విధంగా షాద్‌నగర్ సీనియర్ జర్నలిస్ట్ ఎండి ఖాజాపాషా (కేపీ)ని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి వివాహ పత్రికను అందజేశారు. వివాహ వేడుక ఆదివారం, ఆగస్టు 16, 2026న ఉదయం 11:58 గంటలకు



హైదరాబాద్‌లోని జేఆర్‌సీ కన్వెన్షన్, విస్పర్ వ్యాలీ, ఫిల్మ్‌నగర్, జూబ్లీహిల్స్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులను బండ్ల గణేష్ వివాహ వేడుకకు ఆహ్వానిస్తున్నారు.

# జన్నారం కలప డిపోలో టేకు కలప వేలం ప్రారంభం


జన్నారం, జూలై 23, ప్రభాత సూర్యుడుప్రభుత్వ కలప డిపోలో టేకు కలప వేలాన్ని మంచిర్యాల జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ యాదవ్ గురువారం ప్రారంభించారు. కవ్వాల టైగర్ రిజర్వ్ సీఎఫ్ శాంతారాం ఆదేశాల మేరకు ప్రభుత్వ నిర్ణయించిన ధర కంటే 20 శాతం తగ్గింపుతో ఎంపిక చేసిన లాట్లను వేలంలో ఉంచారు. డిపోలో మొత్తం 55.461 సీఎంటీల టేకు కలపతో కూడిన 204 లాట్లను వేలానికి సిద్ధం చేశారు. ఇందులో 150 సీఎంటీల టేకు కలపను ప్రత్యేక రాయితీతో విక్రయించేందుకు అధికారులు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డీఓ రామ్మోహన్, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ బాబా ఖాదర్ వలీ, సెక్షన్ ఆఫీసర్ శంకర్, డిపో సిబ్బంది, కలప కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.





# దేశం అట్టుడుకుతోన్న వేళ త్రీ ఇడియట్స్ రీ-రిలీజ్!

ప్రస్తుతం దేశ రాజధానిలోని జంతర్ మంతర్ వేదికగా విద్యా రంగానికి వ్యతిరేకంగా విద్యార్థుల హక్కుల కోసం జరుగుతోన్న ఆందోళనలతో దేశం అట్టుడుకుతోంది. ప్రస్తుతం దేశ రాజధానిలోని జంతర్ మంతర్ వేదికగా విద్యా రంగానికి వ్యతిరేకంగా విద్యార్థుల హక్కుల కోసం జరుగుతోన్న ఆందోళనలతో దేశం అట్టుడుకుతోంది. యువత రోడ్డెక్కి తమ భవిష్యత్తు కోసం పోరాడుతున్న సున్నితమైన తరుణంలో బాలీవుడ్ కల్ట్ క్లాసిక్ చిత్రం -త్రీ ఇడియట్స్- మళ్లీ థియేటర్లలోకి రానుందన్న ప్రచారం ఊపందుకోవడం చర్చనీయాంశమైంది. విద్యా వ్యవస్థలోని లోపాలు, విద్యార్థులపై ఉండే ఒత్తిళ్లు , ప్రశ్నించే తత్వాన్ని బలంగా ఆవిష్కరించిన ఈ సినిమా రీ-రిలీజ్ వార్త ప్రస్తుత వాతావరణంలో సరికొత్త చర్చకు తెరలేపింది.



జననాయకుడు దేశవ్యాప్తంగా నిరసనలు ఉధృతమవుతున్న సమయంలో అచ్చం అలాంటి భావోద్వేగాలనే ప్రతిబింబించే త్రీ ఇడియట్స్ లాంటి చిత్రం మళ్లీ ప్రేక్షకుల ముందుకు రావడం ప్రస్తుత పరిస్థితులకు అగ్నికి ఆజ్యం పోసినట్లు అవుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కాలేజీ విద్య, మార్కుల ఒత్తిడి, వ్యవస్థలోని అసమానతలను ప్రశ్నించే సినిమాలోని ప్రతీ సన్నివేశం నేటి యువత ఆవేదనతో నేరుగా కనెక్ట్ అవుతుంది. అందుకే ఈ ప్రచారం కేవలం సినిమా రీ-రిలీజ్‌గా కాకుండా ప్రస్తుత ఉద్యమానికి మరింత ఊతమిచ్చే సామాజిక పరిణామంగా మారుతోంది. నిజానికి విధు వినోద్ చోప్రా వంటి మేకర్స్ రీ-రిలీజ్ వార్తలను కొట్టిపారేసినప్పటికీ సోషల్ మీడియాలో మాత్రం రిలీజ్ చర్చ ఆగడం లేదు. జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న పోరాటాలను -త్రీ ఇడియట్స్- చిత్రంలోని రంచో, ఫర్హాన్, రాజు, సోనమ్ వాంగ్ చుక్ పాత్రల ఆవేదనను ముడిపెడుతూ నెటిజన్లు పెద్ద ఎత్తున పోస్టులు పెడుతున్నారు. సినిమాలోని -సక్సెస్ వెంట వెళ్లకండి. ఎక్సలెన్స్ వెంట వెళ్ళండి- అనే నినాదం నేడు రోడ్లపై నిరసన తెలుపుతున్న ప్రతీ విద్యార్థి గొంతుకగా మారుతుండటం గమనార్హం. ఈ సమయంలో నిజంగానే సినిమా థియేటర్లలోకి వస్తే అది యువతలో మరింతగా ఉత్తేజాన్ని నింపుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. సినిమాలకు సమాజాన్ని చైతన్యపరిచే శక్తి ఉంటుందని, అందునా ఇలాంటి భావాలున్న సినిమాలు ప్రస్తుత రాజకీయ , సామాజిక సంక్షోభాల మధ్య మరింత లోతైన ప్రభావాన్ని చూపుతాయి. యువతను ఆలోచింపజేసే ఏ అంశమైనా ? ఈ సమయంలో కార్చిచ్చులా వ్యాపించే అవకాశం ఉంది.

# రామాయణ ట్రీట్ గురించి కామిక్ కాన్‌లో ఏం చెప్పారంటే?

భారతీయ సినీ చరిత్రలో అత్యంత భారీ బడ్జెట్‌తో, సాంకేతిక విలువలతో తెరకెక్కుతోన్న చిత్రం 'రామాయణం' చిత్రానికి సంబంధించిన ప్రమోషన్స్ సరికొత్త రికార్డులకు తెరలేపుతున్నాయి. భారతీయ సినీ చరిత్రలో అత్యంత భారీ బడ్జెట్‌తో, సాంకేతిక విలువలతో తెరకెక్కుతోన్న చిత్రం 'రామాయణం' చిత్రానికి సంబంధించిన ప్రమోషన్స్ సరికొత్త రికార్డులకు తెరలేపుతున్నాయి. ఈ పాన్-ఇండియా ప్రాజెక్ట్‌పై ప్రపంచ వ్యాప్తంగా ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ సినిమాకు సంబం ధించిన ఫస్ట్ లుక్ .. ట్రైలర్ లాంచ్ లాంటి కీలక అప్‌డేట్‌ను అంతర్జాతీయ వేదికపై ఆవిష్కరించేందుకు సన్నాహాలు చేస్తోంది. అమెరికాలోని ప్రసిద్ధ శాన్ డియాగో కామిక్-కాన్ వేదికగా అద్భుత దృశ్యకావ్యానికి సంబంధించిన గ్లోబల్ లాంచ్ ఈవెంట్ జరగనున్నట్లు సమాచారం



జననాయకుడు హాలీవుడ్ స్థాయి ప్రాజెక్టులతో సమానంగా భారతీయ పౌరాణిక కథను ప్రపంచ ప్రేక్షకులకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో మేకర్స్ ఈ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారు. సరిగ్గా ఏ తేదీ? ఏ సమయంలో అప్డేట్ రానుందనే వివరాలు త్వరలోనే అధికారికంగా వెల్లడి కానున్నాయి. దీంతో సోషల్ మీడియాలో అప్పుడే హడావుడి మొదలైంది. ఈ చిత్రంలో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్ అంకితభావం, ప్రతినాయకుడిగా యష్ నటన సినిమా ప్రధాన హైలైట్‌గా నిలుస్తాయని యూనిట్ ఇప్పటికే ధీమా వ్యక్తం చేసింది. నివార్ టెక్నాలజీలు .. హాలీవుడ్ స్థాయి విజువల్ ఎఫెక్ట్స్‌ను ఈ చిత్రంలో వాడుతుండటంతో? ఇండియన్ సినిమా స్టాండర్డ్స్ పూర్తిగా మారిపోతాయని విశ్లేషకులు భావిస్తున్నారు. కామిక్-కాన్ లాంటి అంతర్జాతీయ వేదికను ఎంచుకోవడం ద్వారా గ్లోబల్ మార్కెట్‌ను టార్గెట్ చేయాలనే మేకర్స్ వ్యూహం స్పష్టమవుతోంది. భారతీయ ఇతిహాసాలను ఆధునిక సాంకేతికతతో మేళవించి తెరకెక్కించడం అంత సులభం కానప్పటికీ నంబియ్యాన నిపుణుల బృందం ప్రతి ఫ్రేమ్‌ను ఎంతో ప్రతిష్టాత్మకంగా మలుస్తోంది. దశాబ్దాలుగా దేశంలో నానిన రామాయణ కథను ఒక సినిమాగా కాకుండా దృశ్య అనుభూతిగా అందించడమే లక్ష్యంగా ప్రాజెక్ట్ రూపుదిద్దుకుంటోంది. ఈ కామిక్-కాన్ లాంచ్ ఈవెంట్ ద్వారా సినిమాపై అంతర్జాతీయ మీడియా దృష్టి కూడా పడే అవకాశం ఉంది. భారతీయ చలనచిత్ర పరిశ్రమ హాలీవుడ్‌తో పోటీ పడే స్థాయికి ఎదిగిందనడానికి ఈ ప్రాజెక్ట్ ప్రత్యక్ష ఉదాహరణగా నిలుస్తోందని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. రణ్‌బీర్ కపూర్ .. యష్ వంటి స్టార్ హీరోలు ఒకే స్క్రీన్‌పై కనిపించబోతుండటం అభిమానులకు కన్నుల పండువగా నిలుస్తుంది. ఈ గ్లోబల్ ప్రమోషనల్ ఈవెంట్ అనంతరం సినిమాపై అంచనాలు ఏకంగా తారాస్థాయికి చేర్చడం ఖాయం. మొత్తానికి దర్శకుడు నితీష్ తివారీ కూడా ప్రమోషన్ విషయంలో రాజమౌళి తరహా వ్యూహంతోనే ముందుకెళ్తున్నట్లు కనిపిస్తుంది. అంతర్జాతీయంగా సినిమా కనెక్ట్ అవ్వాలంటే? ప్రచారం కూడా అదే స్థాయిలో ఉండాలి. దేశ, విదేశాల్లో ప్రచారం భారీ ఎత్తున నిర్వహించాలి. ఆ ప్ర చారం కూడా ఎంతో యూనిక్ గా ఉండాలి. అప్పుడే సినిమాకు అంతర్జాతీయ స్థాయిలో ఓ గుర్తింపు దక్కుతుంది. రిలీజ్ అనంతరం సక్సెస్ అయితే? ఇంటర్నేషనల్ వేడుకలపైనా సినిమా నిలిచే అవకాశం ఉంటుంది.

# తండ్రి చనిపోయాక మనవడికి తాత ఫుల్ క్లారిటీ.. అదే ప్లాన్ తో జయకృష్ణ..

తన తొలి చిత్రం శ్రీనివాస మంగాపురం ప్రమోషన్లలో భాగంగా మాట్లాడిన జయకృష్ణ, కుటుంబంలో జరిగిన ఆ ఎమోషనల్ మూమెంట్ ను గుర్తు చేసుకున్నారు. ఘట్టమనేని ఫ్యామిలీ నుంచి హీరోగా రావడం అంటే సాధారణ విషయం కాదు. ఆ ఇంటి నుంచి వచ్చే ప్రతి ఒక్కరిపై ప్రేక్షకులకు ప్రత్యేకమైన అంచనాలు ఉంటాయి. ఇలాంటి సమయంలో తన జీవితంలో కీలక మలుపు ఎలా తిరిగిందో జయకృష్ణ తాజాగా వెల్లడించారు. తన తండ్రి రమేష్ బాబు మరణం తర్వాత తాత కృష్ణ తనకు చెప్పిన మాటలే ఇప్పుడు తన సినీ జర్నీకి బలంగా నిలిచాయని ఆయన తెలిపారు.



తన తొలి చిత్రం శ్రీనివాస మంగాపురం ప్రమోషన్లలో భాగంగా మాట్లాడిన జయకృష్ణ, కుటుంబంలో జరిగిన ఆ ఎమోషనల్ మూమెంట్ ను గుర్తు చేసుకున్నారు. "మా నాన్న గారు మరణించిన తర్వాత 15 రోజుల పాటు అన్ని కార్యక్రమాలు పూర్తయ్యాక తాతయ్య నన్ను పిలిచారు. కూర్చుని దాదాపు అరగంట పాటు నాతో మాట్లాడారు. ఇప్పటి వరకు జీవితం ఒకలా సాగింది.. ఇకపై ఏం చేయాలనే విషయంపై స్పష్టంగా చెప్పారు" అని వెల్లడించారు. "ఘట్టమనేని కుటుంబం నుంచి హీరోగా రావడం చిన్న విషయం కాదని, అందుకు తగిన విధంగా సిద్ధం కావాలని చెప్పారు. కేవలం ప్రయత్నం చేస్తున్నాననే ఫీలింగ్ తో కాకుండా, పూర్తి స్థాయిలో రెడీ కావాలని సూచించారు. నీలో హీరోకు కావాల్సిన అన్ని లక్షణాలు ఉన్నాయని, మంచి ఫ్యూచర్ ఉంటుందని నాపై నమ్మకం కలిగించారు. అమెరికా వెళ్లి యాక్టింగ్ లో ట్రైనింగ్ తీసుకోవాలని సలహా ఇచ్చారు" అని జయకృష్ణ పేర్కొన్నారు. కృష్ణ చేసిన కామెంట్స్ ను సీరియస్ గా తీసుకున్న జయకృష్ణ, అనంతరం అమెరికాలోని లాస్ ఏంజెల్స్ కు వెళ్లి యాక్టింగ్, డ్యాన్స్, ఫైట్స్ లో స్పెషల్ ట్రైనింగ్ పొందారు. అయితే ఆయన జీవితంలో ఒక బాధ మాత్రం ఎప్పటికీ మిగిలిపోయిందని చెబుతున్నారు. అమెరికాలో చదువుకుంటున్న సమయంలోనే 2022 నవంబర్ లో కృష్ణ కన్నుమూశారు. వీసా సమస్యల కారణంగా తాతయ్య చివరి చూపు కూడా చూడలేకపోయానని గతంలో పలుమార్లు భావోద్వేగానికి గురయ్యారు. ఘట్టమనేని కుటుంబానికి తెలుగు సినీ హిస్టరీలో ప్రత్యేక స్థానం ఉందని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు. సూపర్ స్టార్ కృష్ణ తెలుగు చిత్ర పరిశ్రమకు కౌబాయ్ సినిమాలు, ఈస్ట్ మన్ కలర్, 70 ఎంఎం వంటి ఎన్నో కొత్త టెక్నాలజీలను పరిచయం చేశారు. ఆ వారసత్వాన్ని ఇప్పుడు మూడో జనరేషన్ మెంబర్ గా జయకృష్ణ ముందుకు తీసుకెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. దివంగత నటుడు, నిర్మాత రమేష్ బాబు కుమారుడైన జయకృష్ణ, తన తొలి చిత్రం శ్రీనివాస మంగాపురంతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. తెలంగాణవార్తలు ఆ చిత్రం 2026 జూలై 30వ తేదీన విడుదల కానుంది. ఇక జయకృష్ణ మాటల్లో చెప్పాలంటే, తండ్రి మరణం తర్వాత తాత కృష్ణ ఇచ్చిన ధైర్యం, చూపించిన దారి తన లైఫ్ ను మార్చేశాయని చెప్పాలి. ఇప్పుడు అదే ప్లాన్ తో.. అదే నమ్మకంతో హీరోగా తన జర్నీ ప్రారంభిస్తున్నారు.

# ది వన్.. స్టైలిష్ పోస్టర్స్ తో విశ్వనాథ్ గా అదరగొట్టిన సూర్య!

కోలీవుడ్ స్టార్ హీరో ది వన్ సూర్యకి అక్కడితో పాటుగా మన దగ్గర కూడా మంచి ఆదరణ ఉన్న సంగతి తెలిసిందే. రీసెంట్ గా వచ్చిన మాస్ హిట్ చిత్రం 'వీరభద్రుడు' తో సూర్య సెన్సేషనల్ కంబ్యాక్ ఇచ్చారు. ఇక ఈ సినిమాలో మాస్ లుక్స్ తో తాను అలరిస్తే మళ్ళీ 'గజిని' లాంటోయ్ రోజులు తీసుకొచ్చేలా మన టాలీవుడ్ దర్శకుడు వెంకీ అట్లూరి తెరకెక్కించిన అవైటెడ్ సినిమా 'విశ్వనాథ్ అండ్ సన్స్' తో అతి త్వరలో రాబోతున్నారు. అయితే ఈ సినిమా నుంచి మేకర్స్ లేటెస్ట్ గా విడుదల చేసిన పోస్టర్స్ ఫ్యాన్స్ కి మంచి కిక్ ఇస్తున్నాయి. సూర్య పుట్టినరోజు కానుకగా విడుదల చేసిన పోస్టర్స్ లో సూర్య స్టైలిష్ లుక్స్ మంచి వైరల్ గా మారాయి. బ్రౌన్ సూట్ లో సూపర్ స్టైలిష్ డ్రెస్సింగ్ తో సూర్య మళ్ళీ వింటేజ్ మోడ్ లో కనిపించడం ఫ్యాన్స్ కి ఈ బర్త్ డేన మరింత ఆనందాన్ని ఇస్తుంది. ఇక దీనితోనే మేకర్స్ రెండో సాంగ్ ఈ సాయంత్రం విడుదల చేస్తున్నట్టు కన్ఫర్మ్ చేసేసారు. దాని కోసం కూడా అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.




# నాని "ది ప్యారడైజ్" పై లేటెస్ట్ బజ్!




ఇప్పుడు టాలీవుడ్ నుంచి రాబోతున్న పలు అవైటెడ్ భారీ సినిమాల్లో నాచురల్ స్టార్ నాని నటించిన సినిమా ది ప్యారడైజ్ కూడా ఒకటి. తన దసరా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల ఏర్పరచిన ఈ కొత్త ప్రపంచం చూసేందుకు పాన్ ఇండియా ఆడియెన్స్ ఓ రేంజ్ లో ఎదురు చూస్తున్నారు. అయితే ఈ సినిమా కూడా ఆలస్యం అవుతూ వస్తుండడంతో ఫ్యాన్స్ కొంచెం నిరాశ గానే ఉన్నారు. అయితే ఇందుకు కారణం సినిమా షూట్ ఇంకా పూర్తి కాకపోవడమే.. ఇక లేటెస్ట్ గా సినిమా షూట్ పై లేటెస్ట్ బజ్ వినిపిస్తోంది. దీని ప్రకారం మేకర్స్ సినిమా తాలూకా భారీ క్లైమాక్స్ లోనే బిజీగా ఉన్నట్టు తెలుస్తోంది. ఇక దీని తర్వాత మరికొన్ని రోజుల్లో సినిమా అవైటెడ్ ఐటమ్ సాంగ్ షూట్ ని మొదలు పెట్టనున్నారు అని తెలుస్తోంది. సో ఇవన్నీ అయ్యాక రిలీజ్ పై ఓ క్లారిటీ వస్తుంది అని చెప్పొచ్చు. ఇక ఈ సినిమాకి అనిరుద్ సంగీతం అందిస్తున్నాడు అలాగే ఎస్ ఎల్ వి సినిమాస్ నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే.

# జాన్వీ ఎఫెక్ట్.. ఇక ఇదే ట్రెండ్ కంటిన్యూ అయితే..

పెద్దిలో జాన్వీ కపూర్ పోషించిన అచ్చియమ్మ రోల్ పై సోషల్ మీడియాలో భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. కొంతమంది ప్రేక్షకులు ఆ పాత్రను కేవలం గ్లామర్ యాంగిల్ లోనే డిజైన్ చేశారని విమర్శించారు. టాలీవుడ్ లో హీరోయిన్ల రోల్స్ పై మరోసారి ఆసక్తికరమైన చర్చ మొదలైంది. ఒకప్పుడు సినిమాల్లో హీరోయిన్ల పాత్రలు ఎక్కువగా పాటలు, గ్లామర్ సీన్స్ ను పరిమితమయ్యేవి. కానీ ఇప్పుడు ప్రేక్షకుల టేస్ట్ మారుతోంది. కథలో భాగమైన, ఎమోషన్స్ ఉన్న, యాక్టింగ్ కు అవకాశం ఇచ్చే పాత్రల్లో హీరోయిన్లను చూడాలని ప్రేక్షకులు కోరుకుంటున్నారు. ఇటీవల పెద్ది సినిమాలో జాన్వీ కపూర్ పాత్రపై వచ్చిన విమర్శల నేపథ్యంలో ఆ అంశంపై చర్చ మరింత పెరిగింది. కొత్తసినిమాలు జననాయకుడు పెద్దిలో జాన్వీ కపూర్ పోషించిన అచ్చియమ్మ రోల్ పై సోషల్ మీడియాలో భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. కొంతమంది ప్రేక్షకులు ఆ పాత్రను కేవలం గ్లామర్ యాంగిల్ లోనే డిజైన్ చేశారని విమర్శించారు. దీంతో తెలుగు సినిమాల్లో హీరోయిన్ల క్యారెక్టరైజేషన్ ఎలా ఉండాలి? అనే చర్చ మరోసారి తెరపైకి వచ్చింది.



అయితే ఇదే సమయంలో విడుదలైన కొన్ని సినిమాలు మాత్రం హీరోయిన్ల పాత్రలకు సరైన ప్రాధాన్యం ఇస్తే ప్రేక్షకులు ఎలా ఆదరిస్తారో చూపించాయి. హీరోయిన్లు కేవలం హీరోకు జోడీగా కాకుండా.. కథను ముందుకు నడిపించే కీలక పాత్రల్లో కనిపిస్తే సినిమాకు ప్రత్యేక గుర్తింపు వస్తుందని ఆ చిత్రాలు నిరూపించాయి. ముఖ్యంగా సమంత నటించిన మా ఇంటి బంగారం సినిమా ఇందుకు ఉదాహరణగా నిలిచింది. ఆ చిత్రంలో సమంత ఒక సాధారణ మహిళ జీవితంలోని ఎమోషన్స్, కుటుంబ బాధ్యతలు, ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే పాత్రలో కనిపించింది. తన నటనతో రోల్ కు మరింత బలం తీసుకొచ్చింది. స్టార్ హీరోయిన్ అనే ఇమేజ్ ను పక్కన పెట్టి, కథకు అవసరమైన పాత్రలో నటించడం వల్ల ఆ సినిమాకు మంచి రెస్పాన్స్ లభించింది. అలాగే అఖిల్ అక్కినేని సరసన భాగ్యశ్రీ బోర్సే నటించిన లెనిన్ కూడా హీరోయిన్ పాత్ర విషయంలో ప్రత్యేకంగా నిలిచింది. ఇందులో ఆమె పోషించిన భారతి పాత్ర కేవలం అందం చూపించే క్యారెక్టర్ గా కాకుండా.. సొంత ఆలోచనలు, నిర్ణయాలు ఉన్న యువతిగా సాగింది. కథలో ఆమె పాత్రకు ఉన్న ప్రాధాన్యం, నటనకు అవకాశం ఉండటం వల్ల భాగ్యశ్రీకి మంచి గుర్తింపు వచ్చింది. ఇక ప్రస్తుతం ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తున్న మరో చిత్రం చెన్నై లవ్ స్టోరీ. బేబీ సినిమా తర్వాత అదే టీమ్ నుంచి వస్తున్న ఆ మూవీలో శ్రీ గౌరీ ప్రియ కీలక పాత్రలో కనిపించనుంది. ఆమె పాత్ర కేవలం గ్లామర్ కే పరిమితం కాకుండా, ఎమోషన్స్, న్యాచురల్ యాక్టింగ్ కు ప్రాధాన్యం ఇచ్చేలా ఉంటుందని ప్రచారం జరుగుతోంది. జాన్వీ ఎఫెక్ట్ తో హీరోయిన్ల పాత్రలపై చర్చ మొదలైనప్పటికీ, అసలు మార్పు మాత్రం ప్రేక్షకుల టేస్ట్ లో కనిపిస్తోంది. ఇప్పుడు ప్రేక్షకులు హీరోను మాత్రమే కాకుండా, కథలో ప్రతి పాత్రకు ఉన్న ఇంపార్టెన్స్ ను గమనిస్తున్నారు. స్ట్రాంగ్ క్యారెక్టర్లు ఉంటే హీరోయిన్ల సినిమాలను సక్సెస్ చేస్తున్నారు. ఇదే ట్రెండ్ టాలీవుడ్ లో కొనసాగితే ఫ్యూచర్ లో హీరోయిన్ల కోసం స్పెషల్ గా రాసే పాత్రలు మరింత పెరిగే అవకాశం ఉంది. గ్లామర్ కంటే కథ, యాక్టింగ్, పాత్రకు ఇంపార్టెన్స్ ఇచ్చే సినిమాలు ఎక్కువగా వస్తే తెలుగు సినిమా స్టోరీల్లో మరో కొత్త మార్పు కనిపించడం ఖాయం.

Published & Owned by CHERUKU UPENDAR on behalf of HAMSA PUBLICATIONS,Pulblished at H.No:7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR,ABDULLAPURMET MANDAL,Hayanthnagar,Rangareddy District/Hyderabad City,Telangana-Pin:501505. Printed by RATNA GRAPHICS at H.No.2-3-703/7,Tirumala Nagar Colony,Police Lane,Amberpet, Hyderabad-500 013 Telangana.Editor: CHERUKU UPENDAR E-mail:prabhathasuryudueditor@gmail.com PRGI Reg No:TGTEL/25/A0555